క్లుప్తంగా

వృద్ధుడికి ట్రై సైకిల్ వితరణ



తెనాలిఅర్బన్: ప్రవాస భారతీయుడు గొట్టుముక్కల వెంకటరమణ, వారి కుటుంబ సభ్యుల సహకారంతో పట్టణంలోని ఓ దివ్యాంగ వృద్ధునికి శుక్రవారం మారీసుపేటలో ట్రై సైకిల్ వంపిణీ చేశారు. చైతన్య కళాశాల అధ్యాపకులు సునీల్, హెల్పింగ్ సోల్జర్స్ సంస్థ సభ్యులు ఇనాయతుల్లా పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణం 15వ వార్డులోని పలు పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శుక్రవారం పరిశీలించారు. మౌలిక వసతులు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ట్రేడ్ లైసెన్స్ దారులు వెంటనే తమ లైసెన్సులను రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. చెత్త సేకరణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, హార్టికల్చర్ ఆఫీసర్ శేషుబాబు, ఏఈ చైతన్య ఉన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

తెనాలిరూరల్: మద్యం తరలిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తెనాలి పాత రత్నా టాకీస్ సమీపంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని టూ టౌన్ పోలీసులు శుక్రవారం తనిఖీ చేశారు. అతని వద్ద ఆరు క్వార్టరు మద్యం సీసాలు లభించడంతో వాటిని స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఎమ్మెల్యే'కు శ్రీకారం

- తెనాలిలో పార్టీ శ్రేణులను సిద్ధం చేసే కార్యాచరణ
- తొలుత పట్టణంలోని 5, 21 వార్డులతో ఆరంభం



పార్టీ నేతలతో సమావేశంలో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు తెనాలి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సిద్ధం చేసే దిశగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కార్యాచరణ ప్రారంభించారు. 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఎమ్మెల్యే' పేరుతో సమావేశాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు మార్పులు జరగని నియోజకవర్గాల్లో పాత అభ్యర్థులే పోటీలో కొనసాగుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ విజయసాయి రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే శివకుమార్ తాజా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిరోజూ రెండు వార్డులకు చెందిన కౌన్సిలర్లు, పార్టీ ముఖ్యనాయకులు/కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ బీఎల్‌వోలతో సమావేశం కావాలని నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా శుక్రవారం ఉదయం స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని ఏఎస్ఎన్ ఇంజినీరింగ్ కాలేజి ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలోని 5, 21 వార్డులకు చెందిన కౌన్సిలర్లు తోట రఘురాం, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ సహా పార్టీ ముఖ్య నేతలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు హాజరయ్యారు. ఎమ్మెల్యే శివకుమార్ అందరితో కలసి బ్రేక్ ఫాస్ట్ తీసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలి...లోటుపాట్లు, బలాబలాలు చర్చించుకున్నారు. తెనాలి నియోజకవర్గంలో గరిష్ఠంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చిన విషయం తెలిసిందే. గత నాలుగేళ్ల 10 నెలల కాలంలో దాదాపు రూ.1800 కోట సంక్షేమ లబ్ధిని అందించారు. రికార్డు స్థాయిలో పేదలకు ఇళ్లస్థలాల పంపిణీ, సంక్షేమ పథకాలతో నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు మెరుగైన జీవనం వంటి అంశాలను ప్రతి ఇంటికీ చేర్చాలని నిర్ణయించారు. ప్రతిపక్షాల చేస్తున్న అవాస్తవ విమర్శలను తిప్పికొడుతూ, ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని చర్చించారు. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు పెచ్చింగ్ సుభాని, తాడిబోయిన పెదబాబు, క్రాంతిరెడ్డి, ఢాకా అంకిరెడ్డి, చిలకా సుభాని, బాషా, మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, చెరుకూరి సురేష్‌రెడ్డి, జనార్దనరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదే తరహాలో గ్రామాల వారీగా సమావేశాలను జరుపనున్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం

కొల్లిపర: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా ప్రాంగణంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్స్, పార్టీ ముఖ్యనాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, పేదరిక నిర్మూలన జరగాలన్నా పార్టీ నాయకులలో ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ సమష్టి కృషితో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెనాలి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు, పవన్‌లు అబద్ధపు హామీలతో మోసం చేసేందుకు వస్తారని, ప్రజలు వారి మాయలో పడి మోసపోకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తం చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుదిబండి చిన్న వెంకటరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి, బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసు బాబు, సర్పంచ్ పిల్లి రాధిక, అవుతు శేఖరరెడ్డి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈవీఎంలు పరిశీలించిన డీఎస్పీ



తెనాలిరూరల్: తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఈవీఎంల స్టోర్ రూమ్‌ను డీఎస్పీ ఎం. రమేష్ శుక్రవారం పరిశీలించారు. డీఎస్పీగా ఈ నెల 14న బధ్యతలు స్వీకరించిన ఆయన డివిజన్‌పై అవగాహన పొందేందుకు అన్ని స్టేషన్లు, ప్రాధాన్యత ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సందర్శిస్తున్నారు. స్ట్రాంగ్ రూమ్‌లోని ఈవీఎంలను పరిశీలించి రిజిస్టర్‌లో రికార్డు చేశారు. సీఐలు జి. దశరథరామారావు, ఎ. సుధాకర్, ఎస్. రమేష్‌బాబు ఉన్నారు.

మద్యం విక్రేతల అరెస్ట్

తెనాలిరూరల్: మద్యం విక్రయిస్తున్న వారిపై సెబ్ అధికారులు కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. నందివెలుగులో అనధికార మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఎస్ఈబీ తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, సిబ్బంది శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని గుర్తించి, వారి నుంచి 22 సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు



రథం ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, భక్తులు



అయ్యప్ప ప్రధాన ఆలయంలో వేసిన సూర్యయంత్రం

తెనాలిటౌన్: రథ సప్తమి వేడుకలు శుక్రవారం పట్టణంలోని పలు ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. బాలాజీరావుపేటలోని అయ్యప్ప ప్రధాన ఆలయంలో ఆలయ వ్యవస్థాపకుడు దుర్భా హరిబాబు గురుస్వామి సూర్యయంత్రం వేసి భక్తులతో పూజలు చేయించారు. అనంతరం సూర్యభగవానుడిని సూర్యవాహనంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఊరేగింపులో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

- షరాఫ్ బజార్‌లోని భావనారుషి ఆలయంలో రథసప్తమి సందర్భంగా రథోత్సవం జరిపారు. యువకులు రంగులు చల్లుకుంటూ పట్టణ వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ చైర్మన్ బిట్రా రామలింగేశ్వరరావు, జగత్, కొడాలి క్రాంతికుమార్, నరేంద్రబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
- మారీసుపేటలోని కోదండ రామస్వామి ఆలయం (అప్పల స్వామిగుడి)లో రథ సప్తమి వేడుకలు జరిపారు. మహాసౌర సహిత అరుణ హోమం అర్చకులు నిర్వహించారు. విశేష పూజలు జరిపారు. ధర్మకర్తలు లంక శివానంద కుమార్, శివాంజనేయప్రసాద్, కూనపల్లి నారాయణస్వామి, భక్తులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకంగా డ్రైవర్ల నిరసన ర్యాలీ



మున్సిపాలిటీ ఎదుట ఫెడరేషన్ ర్యాలీ

తెనాలి: కార్మిక సంఘాల, రైతు సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసన ప్రదర్శనలో భాగంగా శుక్రవారం తెనాలిలో ఆలిండియా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం నుంచి లారీ, ఆటో, మినీ ట్రక్ డ్రైవర్లు, ఏస్ వాహన కార్మికులు ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. అక్కడి అన్నాబత్తుని పుర వేదిక వద్ద జరిగిన సభ నుద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకుడు కొల్లిపర బాబూప్రసాద్ మాట్లాడారు. డిసెంబరులో పార్లమెంటులో మూడు చట్టాలు చేయగా, రాష్ట్రపతి ఆమోద ముద్రకు నోచుకున్నాయని, అవి అమల్లోకి వస్తే అన్నిరకాల వాహనాల డ్రైవర్లు జైల్లోనే ఉండాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఐపీసీ యాక్ట్, ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ యాక్ట్ కొత్తవి వచ్చాయన్నారు. వీటిలో సెక్షన్ 106(1) ప్రకారం డ్రైవర్లకు పదేళ్ల జైలుశిక్ష పడే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు శిక్షలు పెంచటం సరి కాదనీ, ప్రమాదాలకు కారణాలనుకనుగొని నివారణ చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. మినీలారీ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ కరీం, సీఐటీయూ నాయకులు షేక్ హుస్సేన్‌వలి, ఎం.సాంబశివరావు, వెంకటేశ్వరరావు, మీర్‌ఖాన్, దుర్గా, కరిముల్లా, పెద్దసుభాని, సత్యనారాయణ, కె.నాగరాజు, శ్రీనివాసరావు, షేక్ సుభాని, ఎస్.కిషోర్‌రాజు, షేక్ ఇమామ్ సాహెబ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి రిఫ్లెక్టివ్ జాకెట్ల పంపిణీ



సామగ్రిని అందజేస్తున్న కాంటినెంటల్ కాఫీ జీఎం బలరాం

తెనాలిరూరల్: పట్టణంలో రోజు రోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్‌ని నియంత్రించేందుకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నేతత్వంలో చేపట్టిన ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది.. ఈ నేపథ్యంలో తెనాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వైద్యులు, మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి రెఫ్లెక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ గ్లో లాఠీలు, హ్యాండ్ హెల్డ్ మెగా ఫోన్ స్పీకర్లను, అలాగే సిగ్నల్ స్టిక్స్ వంటివి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గిరాల కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ బలరాం మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణను మరింతగా పటిష్టవంతంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు సిబ్బందికి అవసరమయ్యే పరికరాలు అందించడం జరిగిందని చెప్పారు. ట్రాఫిక్ సీఐ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెనాలి పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించేందుకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ట్రాఫిక్ సిగ్నల్స్ ని ప్రారంభించటం ద్వారా, పోలీస్ లకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే పీఏ సునీల్ కుమార్ ఇందుకు సహకరించిన కాంటినెంటల్ కాఫీ వారికీ అలాగే తెనాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ, మెడికల్ అసోసియేషన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు అచ్యుత సాంబశివరావు, రాజేంద్రనాథ్ రెడ్డి, చుండూరు సాయి పాల్గొన్నారు.

లాయర్ గుమాస్తాల నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతున్న సభ్యులు

తెనాలిరూరల్: స్థానిక కొత్త పేటలోని కోర్టు ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అడ్వకేట్ క్లర్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా లక్కరాజు మురళీ, అధ్యక్షుడిగా బొనిగల దయాసాగర్, ఉపాధ్యక్షుడిగా షేక్ సలీం, సెక్రటరీగా మట్టుపల్లి రత్నబాబు, జాయింట్ సెక్రటరీగా యల్లాప్రగడ శ్రీనివాస చక్రవర్తి, ట్రెజరర్‌గా జొన్నలగడ్డ నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. వర్కింగ్ కమిటీ సభ్యులుగా దేవిశెట్టి భాస్కరరావు, మన్నవ ప్రభుదాసు, పిడుగురాళ్ల చంద్రశేఖర్, కంచర్ల ప్రసాదరావు, మేడేపల్లి నరసింహారావు, చిన్నాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు న్యాయవాదులు, సిబ్బంది అభినందించారు.

వలంటీర్ మల్లికకు సన్మానం



తెనాలిఅర్బన్: వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా తెనాలి 14వ వార్డుకు చెందిన సయ్యద్ మల్లిక సేవా రత్న అవార్డును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్న నేపథ్యంలో ఆమెను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తన నివాసంలో శుక్రవారం అభినందించారు. మరెన్నో అవార్డులు అందుకోవాలని సూచించారు. కౌన్సిలర్ దాసరి వీర వసంతరావు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు గ్యాస్ సుభానీ, కాళిదాసు వెంకట సత్యం, అక్కిదాసు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

తెనాలిటౌన్: కొలకలూరు గ్రామంలో మసీదు వద్ద ఈ నెల 10న జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం ద్వారా ఇళ్ల నిర్మాణం చేయిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వీరమల్లు కార్తికేయ, పినపాటి అనిల్, అక్కిదాసు కిరణ్, పెచ్చింగ్ సుభానీ ఉన్నారు.

'బాబూజి' సినిమాలో కీలక సన్నివేశం



చెరువులోంచి దళిత మహిళను లాక్కొస్తున్న సన్నివేశంలో దర్శకుడు దిలీప్‌రాజా

తెనాలి: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ బయోపిక్ 'బాబూజి' చిత్రంలో కీలకమైన సన్నివేశాన్ని శుక్రవారం అంగలకుదురు చెరువు సమీపంలో దర్శకుడు దిలీప్‌రాజా చిత్రీకరించారు. చెరువులో మంచినీళ్లు తాగిన నేరానికి దళిత మహిళను చెట్టుకు కట్టేసి ముంతలోని మూత్రాన్ని బలవంతగా తాగించిన సన్నివేశం నాటికాలంలో అంటరానితనానికి పరాకాష్ట. వదేళ్ల క్రితం బిహార్‌లోని దాంద్వా గ్రామంలో జరిగిన ఈ హేయమైన చర్య, అప్పటి పార్లమెంటులో ప్రకంపనలు సృష్టించినట్టు దిలీప్‌రాజా చెప్పారు. బాబూ జగ్జీవన్‌రామ్ దీనిపై పార్లమెంటులో సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. బాధితురాలి పాత్రల బాలివుడ్ నటి నిఖితరావు నటించగా, పెత్తందారు అనుచరులుగా ఎర్రబాబు, కూచిపూడి మరియదాసు (పులి) నటించారు. అనంతరం రచ్చబండ సన్నివేశాన్ని తీశారు. చేబ్రోలు ఎంపీపీ సాహితీ కిరణ్, బాబూ జగ్జీవన్‌రామ్ కమిటీ అధ్యక్షుడు మేకల సురేష్‌బాబు, సభ్యులు కొక్కిలిగడ్డ కిరణ్, పినపాటి జనార్దన్, వేజండ్ల శ్రీకాంత్, ఉన్నం ప్రణీత్, సుద్దపల్లి వినోద్ పాల్గొన్నారు. సినిమాకు డీఓపీ మైనేని హరిశ్రీనివాస్, నిర్మాత ప్రదీప్ దోనేపూడి, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం దిలీప్‌రాజా.

విద్యార్థులకు సూర్య నమస్కార పోటీలు



బహుమతులు పొందిన విద్యార్థులతో నిర్వాహకులు

తెనాలిటౌన్: బోసు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో క్రీడాభారతి, యోగభారతి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రథ సప్తమి సందర్భంగా విద్యార్థులకు సూర్య నమస్కార పోటీలు నిర్వహించారు. 15 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్, సీనియర్ విభాగాలుగా పోటీలు నిర్వహించారు. బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్ ప్రభల మల్లికార్జున శర్మ, కో-కన్వీనర్ చీదెళ్ల పవన్‌కుమార్, ఆర్ఎస్ఎస్ నాయకులు అంబటి మారుతీరామ్, టి.హనుమత్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, నటరాజ్‌కుమార్, శశాంక్, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదానానికి విశేష స్పందన

తెనాలి: స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణులకు, ఇతర ఆపరేషన్ల సమయంలో ఒక్కోసారి అత్యవసరంగా రక్తం ఇచ్చేందుకు రక్తదానం చేయాల్సిందిగా వైద్యశాల బ్లడ్‌బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ రాధాబాయి పిలుపునకు విశేష స్పందన లభించింది. బ్లడ్ బ్యాంక్‌లో రక్తనిల్వలు తక్కువగా ఉన్నాయని చెప్పటంతో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, కోస్తాంధ్ర అధ్యక్షుడు పల్నాటి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పదిమంది రక్తదానం చేశారు. కొద్దిరోజుల క్రితం 25 మంది రక్తదానం చేశారు. రోజుల వ్యవధిలోనే 35 యూనిట్ల రక్తదానం చేయటం అభినందనీయమని డాక్టర్ రాధాబాయి అన్నారు. రక్తదానం చేసిన యువకులు, ఆసుపత్రి సిబ్బంది బాపనయ్య, రమాదేవి, శ్యామల, టెక్నీషియన్ శ్రీను పాల్గొన్నారు.

ఫ్రైడేను డ్రైడేగా పాటించండి



ర్యాలీలో పాల్గొన్న చైర్ పర్సన్ రాధిక

తెనాలిఅర్బన్: ఫ్రైడేను అందరూ డ్రైడేగా పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక సూచించారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో నందులపేటలోని ఏకలవ్య కాలనీలో శుక్రవారం దోమల నియంత్రణ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా వారానికి ఒకసారైన చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ కె.హెలెన్ నిర్మల మాట్లాడుతూ.. వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌన్సిలర్ ఆవుల కోటయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడిబోయిన రమేష్, అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రభాకర్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి బాలచంద్రమౌళి, ఉమాకాంత్, పున్నారెడ్డి, శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడండి

తెనాలిఅర్బన్: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక సూచించారు. పట్టణంలోని 3వ వార్డులో శుక్రవారం ఉదయం ఆమె పర్యటించారు. వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే మురుగు కాల్వల పూడికతీత పనులను పరిశీలించారు. కౌన్సిలర్ ఆవుల కోటయ్య, ఆరోగ్యాధికారి డాక్టర్ హెలెన్ నిర్మల, ఆర్ఐ మోహన్ కృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, తాడిబోయిన రమేష్ ఉన్నారు.

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Patamata Branch, VJA వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం కాపురస్తులు రెడ్డాకు మార్కండేయులు గారి భార్య రెడ్డాకు ప్రియాంక గారు ది. 02-08-2019వ తేదిన (లేటు) రెడ్డాకు సాంబయ్యగారి కుమారుడు రెడ్డాకు మార్కండేయులు గారి వద్ద నుండి స్థిరాస్తి దఖలు దస్తావేజు నెం. 1176/2019 (యస్.ఆర్.ఓ. కొల్లిపర) ద్వారా పొందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మార్టుగేజ్ చేయుటకు రెడ్డాకు ప్రియాంక గారి పేరు మీద లోను పొందుచున్నారు. సదరు రెడ్డాకు ప్రియాంక గారికి లోను ఇచ్చుటకు ఎవరికైనను ఎటువంటి కోర్టు ఎటాచ్‌మెంట్లు గాని, క్లెయిములు గాని మరియు ఏ ఇతర అభ్యంతరములు వున్న యెడల వారి అభ్యంతరములను ఈ క్రింది అడ్రస్సుకు 7 రోజులలో Regd. Post with Ack Due ద్వారా తెలియజేయగలరు. ఆపై వచ్చు క్లెయిములు గాని, అభ్యంతరములు గాని, నా క్లయింటును బైండ్ చేయజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు డి. తెనాలి రిజి. కొల్లిపర మండలం, దావులూరు శివారు, చక్రాయపాలెం గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన దావులూరు గ్రామ సర్వే నెం. 4/5లోను, డోరు నెం. 1-59, పాత అసెస్మెంట్ నెం. 61కు దాఖలా చ॥గ॥ 338.0లు నివేశన స్థలం అందలి పూరింటికి హద్దులు: తూర్పు: అడుసుమల్లి శివనాగేశ్వరరావు గారి స్థలము హద్దు; దక్షిణం: బొమ్మువెంకటేశ్వరరావు గారి స్థలము హద్దు; పడమర: రెడ్డాకు రామమోహనరావు గారి స్థలం హద్దు; ఉత్తరం: పంచాయతీ బజారు హద్దు.

ఇట్లు

T.V.N. VASUDEVA RAO, Advocate
Gudivadavari St., VIJAYAWADA.
Ph:9849431432

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

- నాగార్జున యూనివర్సిటీ ద్వారా B.A, B.Com, BBA,B.Lisc,M.A,M.Com,MSW,MA(Journalism),MA(HRM),M.Lisc. APలో Direct10th, Inter(All Groups). 7386406839, 7386706839
- గుంటూరు కుప్సర్ ఫిజియోథెరపి కాలేజి నందు BPT, MPT కోర్సులకు అతి తక్కువ ఫీజులలో సీట్లు కలవు. క్లినికల్ ట్రీట్‌మెంట్ కలదు. సంప్ర॥ 6300004967, 8573929218

REAL ESTATE

PLOT FOR SALE

- వినుకొండ టౌన్ దగ్గరలో తారురోడ్డు ప్రక్కనే ఎర్రచందనం మొక్కలతో 30 అడుగుల రోడ్డు ఇచ్చిన ప్లాట్స్ సెంట్ కేవలం 75000 మాత్రమే. 9059440723
- రాజధాని అమరావతిలో నిడుముక్కల నందు శ్రీవారి బృందావనంలో CRDA ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. సంప్ర॥ 9030185393
- గుంటూరు ARR-PH5 200Sft రోడ్ ఆనుకొని ఉన్న మా వెంచర్ నందు తూర్పు పడమర ఫేసింగ్ గల ఓపెన్ ప్లాట్లు అందుబాటుధరలో కలవు. గజం 6999/- 9700301248, 9393097399
- అమరావతి ముఖ ద్వారమైన సత్తెనపల్లి లో రైల్వే గేట్ దగ్గర హైవే రోడ్ ఫేసింగ్ వెంచర్‌లో 2 & 3 సెంట్ల ఫ్లాట్ తక్కువ ధరలో 7416941975, 9848110359

TO-LET

- అంకమ్మనగర్ మెయిన్‌రోడ్డు Opp: SP బంగ్లా వెంకటలక్ష్మి నిలయం గ్రౌండ్‌ఫ్లోర్ 4 గదులు పోర్షన్ ఫ్యామిలీకు, ఆఫీసుకు అద్దెకు గలదు. ఫోన్. 99591 25860

SERVICES

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED

- Need machine operator(training will be provided) Any degree Age:18-30, Timings: 8.30-7.30 Sal Upto 11k. Cont: Pattabhi puram,. Cell : 8712126699
- ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరు ఆటోనగర్, ఇన్నర్‌రింగ్‌లో నైట్‌డ్యూటి సెక్యూరిటి గార్డులుకావలెను.Age:50లోపు, 12Hrs Duty, మంచి జీతం. 9652888259, 9885991250
- గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను. పంప్ బాయ్స్ & గర్ల్స్ P/T, F/Tకలదు॥ 7799689889, 8074546302
- గుంటూరు సిటీలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు కావలెను. వయస్సు॥ 45సం॥లోపు, ఆకర్షణీయమైన జీతం. సెల్ : 8179937267
- హాస్టల్ ఇన్‌చార్జ్‌లు, క్లాస్ ఇన్‌చార్జ్‌లుగా వర్క్ చేయుటకు పురుషులు కావలెను. జీతం॥ 10,000/- నుండి 12,000/- వరకు ఇవ్వబడును మరియు ఉచిత భోజనం, వసతి కల్పించబడును. విద్యార్హతలు॥ ఇంటర్, డిగ్రీ, వయస్సు 23+, ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించగలరు. మాస్టర్ మైండ్స్. ఫోన్ : 8978480383
- గుంటూరులోని హోటల్ గ్రాండ్ నాగార్జున నందు లేడీస్ రిసెప్షనిష్ట్ అర్హత॥ డిగ్రీ, వెయిటర్స్, రూమ్ బాయ్స్, కిచెన్‌మాస్టర్స్ కావలెను. బ్రాడీపేట, మెయిన్‌రోడ్డు, గుంటూరు. 8143695977
- 10th- ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్‌వర్క్ 9963255441
- గుంటూరు లోకల్ వారికి మాత్రమే మా సంస్థ నందు వర్క్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అ॥10th-డిగ్రీ, జీతం॥8000-10,000 + ఇన్సెంటివ్స్. సంప్ర॥ 9666053117, 8500486125
- ప్రముఖ సంస్థ నందు గుంటూరులో పని చేయుటకు స్త్రీ/పురుషులు & లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత॥ 7th-డిగ్రీ(P/F), వ॥ 18-35సం॥ జీతం॥ 12-30వేలు. 9494579248, 8801227266
- Wanted Experienced Faculties/ Trainers to teach MS Office, Tally, SAP, C Language, Java, Python, Autocad, 3DS Max, Revit, Spoken English. 9985943539
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9177736926
- ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు ఎంప్లాయిస్ స్త్రీ పురుషులు కావలెను. జీతం॥ 13500 - 25000 అర్హత : 10th-డిగ్రీ. 7095939563, 9550663111
- గుంటూరు, తెనాలి, బాపట్ల, రేపల్లె, చీరాల, నర్సరావుపేట, చిలకలూరిపేట ప్రైవేటు సంస్థల లో పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. Q:7th-PG,Sal:18-35వేలు. 9080740757
- MP సుదర్శనం & సన్స్ H.P పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ /గర్ల్స్ కావలెను. Opp: హిందూ కాలేజి సిగ్నల్ సర్కిల్, గుంటూరు. 8885008882
- Wanted Teachers to Teach All Subjects Nurserys to 10th Classes. Cont: email : prasanna@moriah.school ✆ 8019535068
- నిరుద్యోగ యువతి, యువకులకు MS Office, Tally & Communication Skills లలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించబడును. 8520055679
- Wanted Male Receptionist Male LabTechnician, ICU Staff, Male Pharmacist, Driver, Ayammalu in Tenali. 08644-355799, 9666354489
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9885882589
- గుంటూరు, లాలాపేట, ఫ్రూట్ మార్కెట్ వద్ద గల జ్యూయలరీ షోరూమ్ నందు పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. వ:18-25సం॥ 7095946402, 7702472061
- JH ఫ్యాషన్స్ రెడీమేడ్ షోరూంలో పనిచేయుటకు అసిస్టెంట్ మేనేజర్, సేల్స్ పర్సన్ (స్త్రీలు) కావలెను. అర్హతను బట్టి జీతం ఇవ్వబడును. Cont: JH ఫ్యాషన్స్ షోరూం, 1st లైన్, సాయినాథ్ కాలనీ, మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు. 9493419944
- గుంటూరు జిల్లా చేబ్రోలులో గల ఓ ప్రైవేటు పాఠశాలలో 8th-10th మ్యాథ్స్ (ఇంగ్లీష్ మీడియం) సబ్జెక్టు బోధించుటకు ఉపాధ్యాయులు కావలెను. 9642254839
- ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఫామ్ లాండ్స్ కంపెనీలో వర్క్ చేయుటకు డోర్ టు డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 8328060660
- EAMCET మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రి, జువాలజీ, ఇంగ్లీషు, ఫ్యాకల్టీ కావలెను. ఆకర్షణీయమైన జీతం లోకల్ వారికి ప్రాధాన్యం. 2/2, బ్రాడీపేట, గుంటూరు. 9676123463
- తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, హౌస్‌పేట, గుంటూరులలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీ: 12వేలు. 12గం॥ డ్యూటీ.॥ 6302252056, 7286909727
- బాలాజీ గ్రూప్, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, టీటీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 16-18 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 6301053500, 9281452845
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మేసేజీలు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95027 12418, 90806 12463
- ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవ చేయుటకు, బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్. 9390843765
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)
Office mail : sakshigntadvt@gmail.com